

విశ్వంభర, మహాదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రజలంతా కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11 ఏళ్లు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మహాదేవపూర్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ గెట్ ముందు జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్.



విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామ పంచాయతీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద పలువురు నివాళులర్పించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో షన్ నాయక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగ నాయక్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సామ పాపన్న, గుజ్జు దేవేందర్ తదితరులు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు.



విశ్వంభర, మేడిపల్లి: మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను, బి ఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. బోడుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనీ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.



విశ్వంభర, హైదరాబాదు: తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నల్లకుంట లో త్రివర్ణ పతాకం ఎగురవేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, నల్లకుంట డివిజన్ భరాస అధ్యక్షుడు మేడి ప్రసాద్, కిషన్ రావు, మూర్తి, చందు, గెలవువయ్య, ప్రదీప్, ప్రభాకర్, సంతోష్ పాల్గొన్నారు.




విశ్వంభర, సంగారెడ్డి: అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బి ఆర్ ఎస్ కార్యలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ జండా ఎగరవేసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాటా సునీత రాజు గౌడ్. కాట సునీత రాజు గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు యూసుఫ్, ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, సాయి, యువకులు.



విశ్వంభర, హనుమకొండ: హన్మకొండ జిల్లా బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ అవంతి ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కార్యాలయ ప్రాంగణం నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి జాతీయ గీతాన్ని మరియు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించడం జరిగింది.



విశ్వంభర, బషీర్ బాగ్: తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం హైదరాబాద్ నందు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



విశ్వంభర, మహబూబాబాద్: జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మీయ సన్మానం నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్



విశ్వంభర, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. జిల్లా ఎస్పీ నరసింహ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు అందించారు.



విశ్వంభర, సిద్దిపేట: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాదు గాంధీభవన్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పిసిసి మహేష్ కుమార్ గౌడ్ మాజీ ఎంపీ వి హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్.



విశ్వంభర, కడ్తాల్: మండలం స్థానిక పాలసీతలీకరణ ఆవరణలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కడతారు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరణ చేసి తర్వాత టిఆర్ఎస్ పార్టీ జెండాను స్థానిక మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ స్థానిక మండల నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో వైట్ టీ షర్ట్ మూవ్మెంట్ సమాజ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోనీ కొన్ని విగ్రహాలకు రంగు వేయడం జరిగింది. ఇందులో వర్గల్ మండల కేంద్రంలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి, వర్గల్ మండలం అంబర్పేట గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి, మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ గారి విగ్రహానికి, తూప్రాన్ మున్సిపాలిటీ పోతారాజుపల్లి లోని మహాత్మా గాంధీ విగ్రహానికి రంగు వేయడం జరిగింది.



తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ. (విశ్వంభర, హైదరాబాద్)



విశ్వంభర, తొర్రూరు: తహసిల్దార్ కార్యాలయంలో..



విశ్వంభర, పరిగి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం పరిగి మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి , ప్రధానోపాధ్యాయులు సంగీత, పంచాయతీ కార్యదర్శి వేమారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు, జంగయ్య, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పుల్లమ్మ, తదితరులు.



విశ్వంభర, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పర్స రాంబాబు ఆవిష్కరించారు.



విశ్వంభర, మహబూబాబాద్ జిల్లా : జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. అనంతరం జాతీయ పతాకాన్ని, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆవిష్కరించారు.



విశ్వంభర, బషీర్ బాగ్: జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు



విశ్వంభర, ఇనుగుర్తి: పోరాడి సాధించుకున్న తెలంగాణ ఆవిర్భావ వేళ మండల కేంద్రం ఇనుగుర్తి తో పాటు వివిధ గ్రామాలలో సోమవారం జాతీయ జెండాలను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కుసుమ రవీందర్, మండల పరిషత్ లో ఎంపీడీవో హరిప్రసాద్, పిహెచ్సి డా.సురేష్,-జడ్పీహెచ్ఎస్ లో ఎంఈఓ, హెచ్ఎం జంగా రూపా రాణి, బాలికల గురుకులంలో ప్రిన్సిపాల్ జయశ్రీ,ఎంపీపీ ఎస్ లో హెచ్ఎం వీరన్న త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.



విశ్వంభర, కోదాడ: తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సమయంలో ఎంతోమంది యువకులు మేధావులు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేశారని ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని వారి త్యాగఫలమే ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కోదాడ వ్యవసాయ మార్కెట్లో చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అసెంబ్లీ ఎదురుగా ఉన్నటువంటి గన్ పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు.
(విశ్వంభర, హైదరాబాదు)



విశ్వంభర, హైదరాబాదు : రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అసెంబ్లీ ఎదురుగా ఉన్నటువంటి గన్ పార్క్ వద్ద అరుణోదయ సాంస్కృతిక కళాకారుల బృందం విమలక్క ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు.



విశ్వంభర, హైదరాబాదు : రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ బర్కత్పుర భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ను ఆలపించిన భాజపా నాయకులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు లంకల దీపక్ రెడ్డి కార్పొరేటర్ అమృత, బల్వీర్, ఆనంద్ గౌడ్, ప్రవీణ్ , ఎస్ఎస్ రాము తదితరులు.



విశ్వంభర, కోదాడ: కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పి వీరయ్య ఇంటివద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి తదనంతరం మండల కేంద్రంలోని పార్టీ స్తూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.